


## ఎన్హెచ్-44 హత్య కేసుకు తెర.. టెక్నాలజీతో నిందితుడి అరెస్ట్

- కాల్‌డేటా.. సీసీ కెమెరాలు..

టోల్‌గేట్ ఫుటేజ్‌తో నిందితుడి కదలికలపై నిఘా

- బెంగళూరు వైపు పరారవుతున్న లారీ డ్రైవర్‌ను రాయికల్ టోల్‌గేట్ వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

31 సోమవారం, ఆగస్టు 2026 పేజీలు:08




**నాగర్కర్నూల్ : ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 13వ,అవార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశంలో ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఇల్లు లేని ప్రతి కుటుంబం సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని సాకారం అవుతుందని, సొంతిల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర,కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# యువత క్రీడలలో రాణించాలి

## - మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర

నాగర్ కర్నూల్ : ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)

యువత క్రీడలలో రాణించాలని నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎన్.జి.కే.ఎల్ క్రికెట్ అకాడమిని మున్సిపల్ చైర్మ న్ సురేంద్ర కుమార్ సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు గ్రేడలలో రాణించి అన్ని రంగాల్లో ముందుకు సాగి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పిలుపునిచ్చారు.చైర్మన్ వెంట క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# నర్ల గ్రామం లో "పౌర హక్కుల దినోత్సవం "

మహమ్మదాబాద్ ఆగస్టు 30( ప్రజా జ్యోతి)

మహమ్మదాబాద్ మండలం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు ప్రతినెల గ్రామస్థాయిలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకోవాలని మరియు సంక్షేమ పథకాలు హక్కులపై అవగాహన కల్పించడమే దీని ఉదేశ్యమని అన్నారు ఈ సందర్భంగా గ్రామ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అసమానతలు అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను అరికట్టేందుకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల పై అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పిస్తున్నా ర న్నారు గ్రామ ప్రజలంతా కులమత బేధాలకు అతీతంగా సోదర భావంతో ఉంటూ ఈర్ష ద్వేషం ద్వేషం స్వార్థం అంటరానితనం వంటివి లేకుండా అందరూ సమాన హక్కులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి దేవి,ఆర్ ఐ శాహీద్ పాషా జిపిఓ లలిత,ఉపసర్పంచ్ సుమిత్రా లక్ష్మణ్ వార్డు మెంబర్ చిన్నారెడ్డి గువ్వ మాధవులు గడ్డమీద రాములు జోగజులయ్య లింగాలపల్లి భీమయ్య దస్తయ్య తో పాటు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు



# చిన్నంబావిలో హర్షవర్ధన్‌రెడ్డి బర్త్‌డేకు భారీ ఏర్పాట్లు

## - భారీగా తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులకు నాయకుల పిలుపు

చిన్నంబావి, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)

మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి 48వ జన్మదిన వేడుకలను చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉమ్మడి మండలాల ఇన్‌చార్జి గోవిందు శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి తెలిపారు.చిన్నంబావి మండల కేంద్రంలో ఉదయం 10:00 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి.నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చే కార్యకర్తలు,అభిమానులతో ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం కార్యకర్తలు,అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీరం హర్షవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కార్యకర్తలు ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీ, కేక్ కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వేడుకలను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# చిన్నంబావి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడికి సన్మానం

చిన్నంబావి, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)

గ్రామాల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని మండల మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి.వెంకటరమణమ్మ చిన్నారెడ్డి అన్నారు. చిన్నంబావి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వెలగొండ గ్రామ సర్పంచ్ శరత్‌రెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శరత్‌రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను సమన్వయం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ చూపాలని సూచించారు.సర్పంచులు గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు.సర్పంచులు ఎదుర్కొంటున్న నిధులు, విధులు, ఇతర సమస్యలపై సంఘం తరఫున అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శరత్‌రెడ్డి అన్ని గ్రామాల సర్పంచులను కలుపుకుని ఐక్యంగా ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. శరత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సర్పంచుల సంఘం అధ్యక్షుడి సన్మాన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తల అభిమానం వెల్లివిరిసింది.



# ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు బి.శంకరన్నకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**గద్వాల ఆగస్టు 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు బి. శంకరన్న జన్మదినాన్ని పురస్కరించుకుని కేటీ దొడ్డి మండల ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు శంకరన్నకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ కేటీ దొడ్డి మండల ఇన్‌చార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ,మండల అధ్యక్షుడు కె.వన్నప్ప,ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు కె.దిందప్ప,ఆంజనేయులు, నర్సింహులు,లక్ష్మణ్,సిద్ధప్ప,నరసింహ,గోపి,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



# 36 ఏళ్ల తర్వాత బిజ్వారంలో మళ్లీ కూరగాయల సంత ప్రారంభం

**గద్వాల ఆగస్టు 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో 36 ఏళ్ల క్రితం నిర్వహించిన కూరగాయల సంతను ఆదివారం పునఃప్రారంభించారు.గ్రామ సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,నాయకులు,గ్రామస్తుల సమక్షంలో సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ,1990లో బిజ్వారం గ్రామంలో కొనసాగిన కూరగాయల సంతను 36 ఏళ్ల తర్వాత తిరిగి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.సంత అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలకు కూరగాయలు సులభంగా లభించడంతో పాటు రైతులు,వ్యాపారులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంతను నిరంతరం కొనసాగిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.36 ఏళ్ల తర్వాత పాత సంత తిరిగి ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు,రైతులు,వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు జయరాముడు,నాగేష్,ఉప సర్పంచులు చాపలకండ్ల కర్రెన్న,శివ,మాజీ సర్పంచ్ భరత్‌రెడ్డి,నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# చలో ఢిల్లీ కి తరలి వెళ్లిన సి.పి.ఐ శ్రేణులు

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి)**

దేశంలో అమలవుతున్న ప్రజాస్వామిక విధానాల ను ప్రతిఘటిస్తూ ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్ష ణ కోసం మార్పుకావాలి అని దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించిన సిపిఐ సెప్టెంబర్ 1న, చలో ఢిల్లీ కార్యక్రమానికి ఇచ్చిన పిలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా నుండి వందలాది పార్టీ నాయకులు,కార్యకర్తలు చలో ఢిల్లీ కార్యక్రమానికి హైదరాబాద్ నాంపల్లి స్టేషన్ నుండి రైలు,ఇతర మార్గాల ద్వారా పెద్దఎత్తున పార్టీ శ్రేణులు ఢిల్లీకి తరలి వెళ్తున్నారని నాయకు తెలిపారు. 2014 తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విధానాలు దేశ ఆర్థిక స్థితిని వెనక్కి నెట్టేసాయని కులం,మతం, ప్రాంతం పేరుతో విద్వేశాలలే తప్ప మోడీ 12 సంవత్సరాల పరిపాలల్లో సాధించింది ఏమీ లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి,బి.శ్రీనివాసులు,శివుడు,రవీందర్,మల్లయ్య,టి.కిరణ్ కుమార్, అంజనేయులు, రమేష్,వెంకటమ్మ, ప్రేమ్ కుమార్ ఢిల్లీ వెళ్లన వారిలో ఉన్నారు.





# ధర్మ సమాజ్ పార్టీకి రాజీనామా.. బీజేపీలో చేరిన దొడ్ల నాగరాజు

**రేవల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):**

రేవల్లి మండలం చీర్కపల్లి గ్రామానికి చెందిన యువకుడు, విద్యావంతుడు, గత సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేసిన దొడ్ల నాగరాజు ఆదివారం బీజేపీలో చేరారు. ధర్మ సమాజ్ పార్టీ ఏదుల మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన ఆయన, పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు, బీజేపీ తాజా మాజీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ చీర్కపల్లి పోలింగ్ బూత్ పరిధిలో బీజేపీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో పార్టీ అభివృద్ధి, బలోపేతానికి కార్యకర్తలతో కలిసి పనిచేస్తానన్నారు.



# పెద్ద చింతరేవుల్లో వైభవంగా రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు

## - స్వామివార్లకు దశవిధాలుగా శతహారతులు

గద్వాల ఆగస్టు 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):





జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో 15వ,శతాబ్దం నాటి వ్యాసరాయుల కాలంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలోని పెద్ద చింతరేవుల అన్న ప్రసాద ట్రస్ట్ అన్నసత్రంలో మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.ఉడిపి పాలిమార్ పీఠాధిపతుల 48వ,చాతుర్మాస్య ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి, ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ 1008 శ్రీ విద్యాదిశ తీర్థ శ్రీపాదులవారు,శ్రీ 1008 శ్రీ విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదులవారి ఆధ్వర్యంలో ఉడిపి వేద పండిత బ్రాహ్మణోత్తములు రాఘవేంద్ర స్వామి ఆరాధన పూజలను వేద మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పీఠాధిపతులు భాగవతం,రామాయణంపై ప్రవచనాలు చేశారు.అనంతరం మూలమూర్తులైన శ్రీ సీతారామచంద్ర,లక్ష్మణ సమేత హనుమంతునికి,శ్రీ నరసింహస్వామి,శ్రీ హైగ్రీవస్వామి,ఉడిపి శ్రీకృష్ణస్వామి వారికి సంస్థాన ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివార్లకు దశవిధాలుగా శతహారతులు (100 హారతులు) వైభవంగా సమర్పించారు.ఉడిపి శ్రీకృష్ణస్వామి వారికి డోలోత్సవం నిర్వహించారు.ఆలయ ఆవరణలో గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు.నిత్య హోమాల్లో భాగంగా పవమాన హోమం,నవగ్రహ హోమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పెద్ద చింతరేవుల అన్న ప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు,అర్చకులు ఆద్య వామనాచార్యులు,ఆద్య కిష్టాచార్యులు,ఆద్య మద్వాచార్యులతో పాటు ఉడిపి వేద పండితులు,కర్ణాటక,తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS

## - ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి: ఎస్పీ

నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 30( ప్రజా జ్యోతి)






హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా నుండి గచ్చిబౌలి స్టేడియం వరకు నిర్వహించిన 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్ రన్నింగ్ పోటీలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఖూా మరియు డీసీఆర్‌బీ డీఎస్పీ మహేష్ పాల్గొని, మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ హాఫ్ మారథాన్‌లో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, యువత, క్రీడాకారులు, ఫిట్‌నెస్ ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఉత్సాహంగా పాల్గొని 21 కిలోమీటర్ల పరుగును పూర్తి చేశారు.పోలీస్ శాఖలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటం ఎంతో అవసరమని భావిస్తున్న ఎస్పీ, నారాయణపేట జిల్లాలో కూడా పోలీస్ సిబ్బంది ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బందికి లాంగ్ రన్నింగ్, సైక్లింగ్ తదితర ఫిట్‌నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ మాట్లాడుతూ... పోలీసు విధుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం ఎంతో కీలకం. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కొంత సమయం వ్యాయామం, రన్నింగ్, సైక్లింగ్, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాలకు కేటాయించాలి. ఫిట్‌నెస్ అనేది కేవలం పోలీసులకు మాత్రమే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి. నారాయణపేట జిల్లా ప్రజలు, యువత, విద్యార్థులు పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. ప్రతిరోజూ రన్నింగ్ లేదా వాకింగ్ చేయడం, యోగా, ధ్యానం వంటి వాటిని అలవాటుగా మార్చుకోవాలి. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటేనే మన రోజువారీ పనులను మరింత ఉత్సాహంతో, సమర్థవంతంగా నిర్వహించగలుగుతాం. యువత క్రీడల వైపు, ఫిట్‌నెస్ వైపు దృష్టి సారించాలి. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి” అని ఎస్పీ తెలిపారు.21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌ను పూర్తి చేయడం ద్వారా ఫిట్‌నెస్‌పై తనకున్న నిబద్ధతను జిల్లా ఎస్పీ మరోసారి చాటిచెప్పారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా యువత, విద్యార్థులకు కూడా ఇది స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# ఎడ్మ శ్రీను యాదవ్ కీ ఉత్తమ కోచ్ అవార్డు

## - ప్రతి ఒక్కరూ ఫిట్నెస్ పై దృష్టి సారించాలి ఎడ్మ శ్రీను యాదవ్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 30 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రానికి చెందిన జాతీయ స్థాయి క్రీడాకారుడు మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ అథ్లెటిక్స్ లో చేసిన సేవలకు గాను 2026 ఉత్తమ కోచ్ అవార్డుకు ఎంపికయ్యారు.ఈ మేరకు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ మీర్పేట్ బచ్ పన్ ప్లే పాఠశాలలో తెలంగాణ  వ్యాయామఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ కోచ్ అవార్డు ను అందజేశారు.ఈ సమావేశానికి తెలంగాణ విద్యా శాఖ మెంబర్ చారగొండ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎడ్మ శ్రీను యాదవ్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ లో తన సేవలను గుర్తించి ఈ అవార్డు అందజేయడం చాల సంతోషకరమని అన్నారు.అవార్డు రావడం తో తనపై మరింత బాధ్యతను పెంచిందని,జీవితాంతం  అథ్లెటిక్స్ కు సేవ చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి అవార్డు అందజేసిన బజరంగ్ స్పోర్ట్స్ అకాడమీ, రామ్ లక్ష్మణ్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులకు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘనికి కృతజ్ఞతలుతెలియజేశారు.అవార్డు రావడం పట్ల గ్రామస్థులు,సీనియర్ క్రీడాకారులు, కుటుంబ సభ్యులు,స్నేహితులు అభినందనలు తెలియజేశారు.



# ఎంపీ మల్లు రవికి ఘన స్వాగతం

**గద్వాల ఆగస్టు 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవికి గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సరిత తిరుపతయ్య ఘన స్వాగతం పలికారు.అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి ఎక్స్‌రోడ్ సమీపంలోని బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద మల్లు రవికి శాలువా కప్పి సత్కరించారు.అనంతరం బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ఎంపీ మల్లు రవితో కలిసి సరిత తిరుపతయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎంపీ మల్లు రవి,ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సరిత తిరుపతయ్య,గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు తదితరులకు శాలువాలు కప్పి సత్కరించి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్‌రెడ్డి, గొనుపాడు శ్రీనివాస్‌గౌడ్,ఆరగిద్ద సర్పంచ్ బాలకృష్ణనాయుడు,గూడెంరెడ్డి,సర్పంచ్ నరసింహులు,జైపాల్‌రెడ్డి,కొండపల్లి ఈశ్వర్,అయ్యప్ప శ్రీను,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# వీరశైవ గ్రంథావిష్కరణతో ఆధ్యాత్మిక సందడి

## - ఆర్యసమాజ మందిరంలో

## రుద్రాభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

పాలమూరు ఆర్యసమాజ మందిరంలో ఆదివారం ఆధ్యాత్మిక, సాహిత్య కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ గ్రంథాన్ని ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సంగీత సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు బాదిమి శివకుమార్, జే పి ఎన్ సీ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ రవికుమార్, ఆర్యసమాజ గౌరవ అధ్యక్షులు మిర్యాల వేణుగోపాల్, ఆర్యసమాజ ఉపమంత్రి ధ్యాస మౌని కృష్ణయ్య, ఎలిశెట్టి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.గ్రంథావిష్కరణ అనంతరం వీరభద్ర స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆర్యసమాజ మందిరంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ప్రముఖులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మికతతో పాటు సాహిత్య, సాంస్కృతిక విలువలను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తులు, ఆర్యసమాజ సభ్యులు, సాహిత్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు.ఖ



# పెండింగ్ అక్రిడేషన్ కార్డుల కోసం నేడు కలెక్టర్ ను కలవనున్న జర్నలిస్టులు

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో పెండింగ్లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరుతూ నేడు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్లా ఖాన్ ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర రావు, ఖానాపురం ప్రదీప్,రాజేష్ గౌడ్,సత్యం తదితరులు ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 641 మంది జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోగా ఇప్పటికి ఇంకా 252 మందికి గుర్తింపు కార్డులు రాలేదని,దీని కారణంగా బస్ పాస్ సౌకర్యం కోల్పోయి జర్నలిస్టులు విధుల నిర్వహణలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,మీడియా అక్రిడేషన్ కమిటీలో అనర్హులున్నారని జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని,అర్హత లేని వారిని తొలగించాలని ఇప్పటివరకు అక్రిడేషన్ దక్కని జర్నలిస్టు సోమవారం ఉదయం 9: 30 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు.

# వికారాబాద్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా యు. రమేష్ కుమార్

## తాండూరులో ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం హాజరైన బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు

**గండీడ్, ప్రజాజ్యోతి:**

వికారాబాద్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన యు. రమేష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమం తాండూరులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన అధ్యక్షుడు రమేష్ కుమార్కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప, గిరి మౌని శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, గండీడ్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.గండీడ్ మండల నాయకులు ప్రభు నాయక్, కె. వెంకటేష్, మల్కయ్య, భద్రేశ్వర్, పవన్, బాలయ్య, శ్రీనివాస్, రఘు, శివకుమార్, నవీన్, సంగమేష్, జ్ఞానేశ్వర్ కృష్ణారెడ్డి. పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు కార్యక్రమానికి హాజరై రమేష్ కుమార్ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు రమేష్ కుమార్ నాయకత్వం ఎంతో ఉపయోగ పడుతుందని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత విస్తరించి, కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడు యు. రమేష్ కుమార్ నాయకత్వంలో వికారాబాద్ జిల్లా బీజేపీ మరింత బలపడుతుందని నాయకులు, కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.



# కోటకొండలో పండుగల సాయన్న విగ్రహానికి స్థాపనకై 50వేల ఆర్థిక సహాయం అందించిన గవినోళ్ళ శ్రీనివాస్

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 30) ప్రజా జ్యోతి)**

ఈరోజు నారాయణ పేట్ జిల్లా నారాయణ పేట్ మండలం కోటకొండ గ్రామం లో పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేయటం కోసం కోటకొండ గ్రామ ముదిరాజ్ నాయకులు నారాయణ పేట్ జిల్లా తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు, నారాయణ పేట్ తెలంగాణ రక్షణ సేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, గవి నో ళ్ల శ్రీనివాస్ ని కలిశారు ఈ సందర్భంగా పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నందుకు వారిని అభినదించారు ఈ విగ్రహ ఏర్పాటు కు గవి నో ళ్ల శ్రీనివాస్ 50000 యాభై వేలు ఆర్థిక సహాయం చేశారు.





# అఫిడవిట్ పేరుతో పేదలపై భారం!

## - కొల్లాపూర్‌లో లేని నిబంధన చిన్నంబావిలోనే ఎందుకు?

## - బీఎస్పీ ఇన్‌చార్జి మునిస్వామి

**చిన్నంబావి ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**



ఇప్పటికే కుల ధ్రువీకరణ పత్రాలు ఉన్న ఎస్సీ, ఎస్టీలకు వర్గీకరణ అనంతరం కొత్త కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే సమయంలో అఫిడవిట్ తప్పనిసరి చేయడంపై బీఎస్పీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మునిస్వామి అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం గతంలోనే జారీ చేసిన సర్టిఫికెట్ ఉండగా.. మళ్లీ అఫిడవిట్ పేరుతో పేదలపై అదనపు ఆర్థిక భారం మోపడం సరికాదన్నారు.పాత కుల ధ్రువీకరణ పత్రాన్ని పరిశీలించి, సంబంధిత రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి కొత్త సర్టిఫికెట్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. పలు మండలాల్లో పాత సర్టిఫికెట్ ఒరిజినల్ లేదా జిరాక్స్‌ను పరిశీలించి కొత్త ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారని తెలిపారు. అయితే చిన్నంబావి మండలంలో అఫిడవిట్ తప్పనిసరి చేయడంతో ప్రజలు అడ్వకేట్లను ఆశ్రయించి డబ్బు, సమయం కోల్పోతున్నారని పేర్కొన్నారు.

### కొల్లాపూర్‌లో లేని నిబంధన ఇక్కడ ఎందుకు?

సుదూర మండలమైన చిన్నంబావిలో అఫిడవిట్ కోసం ప్రజలు న్యాయవాదులను ఆశ్రయించాల్సి రావడం ముఖ్యంగా నిరుపేద దళిత కుటుంబాలకు భారంగా మారిందన్నారు. గతంలో ఎలాంటి కుల ధ్రువీకరణ పత్రం పొందని కొత్త ఎస్సీ, ఎస్టీ కుటుంబాల నుంచి నిబంధనల ప్రకారం అఫిడవిట్ తీసుకోవడాన్ని తాము వ్యతిరేకించడం లేదని స్పష్టం చేశారు.ఇప్పటికే అధికారికంగా కుల ధ్రువీకరణ పత్రాలు కలిగిన వారి విషయంలో మాత్రం అఫిడవిట్ నిబంధనను తొలగించి, పాత సర్టిఫికెట్ ఆధారంగా కొత్త కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను మునిస్వామి కోరారు.

# నీట్ పీజీ2026కు పకడ్బందీ ఏర్పాట్లు

## - అభ్యర్థుల కోసం బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్‌లలో బైక్ హెల్ప్ సెంటర్లు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 30:శ్రీ ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పీజీ2026 పరీక్షను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, మౌలిక సదుపాయాలు, ప్రవేశ విధానం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించింది. పరీక్షా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ దరావత్ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. జె.పి.ఎన్.సి.ఈ.లోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. అభ్యర్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ ప్రక్రియ, పరీక్షా నిబంధనల అమలును పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

### అభ్యర్థులకు రవాణా సహాయం:

దూర ప్రాంతాల నుంచి మహబూబ్‌నగర్‌కు చేరుకున్న అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక రవాణా సహాయ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్‌లలో బైక్ హెల్ప్ సెంటర్లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అభ్యర్థులకు ఈ కేంద్రాల ద్వారా అవసరమైన రవాణా సహాయం అందించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్‌లలో ఏర్పాటు చేసిన హెల్ప్ సెంటర్లను పరిశీలించి, అభ్యర్థులకు అవసరమైన సహాయాన్ని ఎప్పటికప్పుడు అందించాలని సిబ్బందికి సూచించారు.

### ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహణ:

పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయడంతో పాటు, పరీక్షా నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడాలని అధికారులు ఆదేశించారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నీట్ పీజీ2026 పరీక్షను ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నవీన్, డీఎస్పీ (ఎస్‌బీ) రమణారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



# నీట్ పీజీ పరీక్షకు పటిష్ట పోలీసు బందోబస్తు

## - పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ జానకి

## - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌తో కలిసి కేంద్రాల తనిఖీ

**మహబూబ్‌నగర్, ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, సురక్షిత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. పరీక్షా కేంద్రాల వద్ద చేపట్టిన బందోబస్తు, భద్రతా చర్యలను జిల్లా ఎస్పీ దరావత్ జానకి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుసూదన్ నాయక్తో కలిసి ఆమె పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఫాతిమా విద్యాలయం, జేపీఎన్‌సీఈ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పీజీ పరీక్షా కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. ప్రవేశ ద్వారాల వద్ద పోలీసు సిబ్బంది విధులు, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో భద్రత, పోలీసుల పర్యవేక్షణ, బందోబస్తు తదితర అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా, క్రమశిక్షణతో, సమయపాలనతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు.అదేవిధంగా పరీక్ష నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల భద్రతతో పాటు శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లాలో నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా, సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని ఎస్పీ డి. జానకి తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ, అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గాంధీ నాయక్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






మొదటిపేజీ తరువాయి

# ఎన్హెచ్-44 హత్య కేసుకు తెర.. టెక్నాలజీతో నిందితుడి అరెస్ట్

**- కాల్‌డేటా.. సీసీ కెమెరాలు.. టోల్‌గేట్ ఫుటేజ్‌తో నిందితుడి కదలికలపై నిఘా**

**- బెంగళూరు వైపు పరారవుతున్న లారీ డ్రైవర్‌ను రాయికల్ టోల్‌గేట్ వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**మహబూబ్‌నగర్, ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన మహిళ హత్య కేసును మహబూబ్‌నగర్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఛేదించారు. కాల్‌డేటా, సీసీటీవీ కెమెరాలు, టోల్‌గేట్ ఫుటేజ్‌ను సమన్వయంతో విశ్లేషించి నిందితుడి కదలికలను పసిగట్టిన పోలీసులు చివరకు అతడిని అదుపులోకి తీసుకున్నారు. రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామ శివారులో ఎన్హెచ్ –44 పక్కన ఈ నెల 19న తెల్లవారుజామున మహిళ మృతదేహం లభించడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలిని వనపర్తి జిల్లా సింగాయపల్లి గ్రామానికి చెందిన జాత్రావత్ లాలి అలియాస్ లలిత (39)గా గుర్తించారు. ఈ కేసులో మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ చోటే ఖా అలియాస్ చోటే ఖాన్‌ను నిందితుడిగా గుర్తించిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. నేరానికి ఉపయోగించిన లారీతో పాటు కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

**పరిచయం.. అనుమానం.. చివరకు దారుణం:**

పోలీసుల దర్యాప్తు ప్రకారం.. సుమారు రెండేళ్ల క్రితం నిందితుడికి మృతురాలితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం సన్నిహిత సంబంధంగా మారింది. ఆమెను వివాహం చేసుకుని కలిసి జీవించాలని నిందితుడు భావించినట్లు పోలీసులు తెలిపారు. అయితే మృతురాలు ఇతర వ్యక్తులతో కూడా సన్నిహితంగా ఉంటోందనే అనుమానం నిందితుడిలో ఏర్పడటంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవని దర్యాప్తులో వెల్లడైంది. హర్యానా నుంచి హోండా కంపెనీ ద్విచక్ర వాహనాలను లారీలో తీసుకుని కేరళకు వెళ్తున్న సమయంలో నిందితుడు మృతురాలికి ఫోన్ చేసి తనతో రావాలని కోరాడు. ఆమె అంగీకరించడంతో ప్రయాణంలో తన లారీలోకి తీసుకున్నాడు. బాలానగర్ సమీపంలో ఆమె మరో లారీలో ఓ వ్యక్తితో సన్నిహితంగా ఉన్నట్లు నిందితుడు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో అతడిలో అనుమానం, ఆగ్రహం మరింత పెరిగింది.

**ఎన్ హెచ్ -44 పక్కన హత్య :**

తర్వాత రంగారెడ్డిగూడ సమీపంలో ఎన్ హెచ్ –44 పక్కన లారీని నిలిపిన నిందితుడు.. అక్కడ మృతురాలితో మరోసారి గొడవపడినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో లారీ క్యాబిన్‌లో ఉన్న కత్తితో ఆమెపై దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం మృతదేహాన్ని లారీ నుంచి బయటకు తీసి రోడ్డు పక్కన గడ్డిలో పడవేసి బెంగళూరు వైపు పరారైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసులకు ఆధారాలు చిక్కకుండా ఉండేందుకు మృతురాలి ఫోన్‌తో పాటు తన సెల్‌ఫోన్‌ను కూడా మార్గమధ్యంలో పడవేసినట్లు దర్యాప్తులో తేలింది.

**ఫొటోతో మొదలై.. కాల్‌డేటాతో కొలిక్కి:**

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభించడంతో జిల్లా ఎస్పీ దరావత్ జానకి కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మొదట మృతురాలి ఫొటోలను సోషల్ మీడియా, కరపత్రాలు, పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడంతో ఆమె ఆచూకీ, వివరాలు గుర్తించారు. అనంతరం ఆమె కాల్‌డేటాను విశ్లేషించి పరిచయస్తుల వివరాలను సేకరించారు. ఈ క్రమంలో నిందితుడి ఫోన్ నంబర్‌ను గుర్తించిన పోలీసులు.. అతను పనిచేస్తున్న సంస్థ, లారీ వివరాలను సేకరించారు. సీసీటీవీ కెమెరాలు, టోల్‌గేట్ ఫుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తూ లారీ ప్రయాణ మార్గాన్ని ట్రాక్ చేశారు.

**రాయికల్ టోల్‌గేట్ వద్ద అరెస్ట్ :**

ఆగస్టు 27న బెంగళూరులో కంటైనర్‌ను లోడ్ చేసుకుని మధ్యప్రదేశ్ వైపు వెళ్తున్న నిందితుడి కదలికలను పోలీసులు పర్యవేక్షించారు. చివరకు ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో రాయికల్ టోల్‌గేట్ వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు.విచారణ అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతడి నుంచి నేరానికి ఉపయోగించిన లారీ, కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**ప్రత్యేక బృందానికి ఎస్పీ అభినందనలు :**

జిల్లా ఎస్పీ దరావత్ జానకి పర్యవేక్షణలో మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జడ్చర్ల రూరల్ సీఐ కె.మహేష్ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి కేసును ఛేదించారు. కేసు ఛేదనలో చురుకైన పాత్ర పోషించిన జడ్చర్ల రూరల్ సీఐ కె.మహేష్, రాజాపూర్ ఎస్ఐ ఎన్.రాజశేఖర్, పీసీలు పి.బాలచంద్రుడు, బి.వెంకటేష్, జె.బాబ్యా నాయక్, రవి కుమార్ యాదవ్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

